**పత్ర-పుష్పము**

**"జ్వాలా స్వరూప స్మృతి ద్వారా వాయుమండలాన్ని శక్తిశాలిగా తయారుచేయండి" (20-07-23)**

పరమప్రియులైన అవ్యక్తమూర్త్ మాత-పిత బాప్‌దాదా యొక్క అతి స్నేహీ, సదా తమ శ్రేష్ఠమైన, శుభమైన మరియు కళ్యాణ వృత్తి ద్వారా శక్తిశాలి వాయుమండలాన్ని తయారుచేసేవారు, సంకల్పాల ట్రాఫిక్‌ను క్షణంలో ఆపు చేసి జ్వాలా స్వరూప స్మృతిని అనుభవం చేసేవారు, లైట్ హౌస్-మైట్ హౌస్ స్థితిలో ఉండే విశ్వ సేవాధారులు, నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు దేశ-విదేశాలలోని సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ-సోదరులు, ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా - మధురమైన బాబా పిల్లలైన మనకు ఇస్తున్నటువంటి విశేషమైన సూచన ఏమిటంటే - పిల్లలూ, వర్తమాన సమయంలో సంగఠిత రూపంలో జ్వాలా స్వరూప స్మృతి యొక్క అవసరముంది, దీని ద్వారానే వాయుమండలం శక్తిశాలిగా అవుతుంది, నిర్బల ఆత్మలు శక్తి సంపన్నులుగా అవుతారు, అన్ని విఘ్నాలు సహజంగా సమాప్తమైపోతాయి. కావున ఇప్పుడు బాబా పిల్లలైన మీరందరూ తమ మహాన్ తపస్వీ రూపము ద్వారా స్వ కళ్యాణంతో పాటు విశ్వ కళ్యాణానికి నిమిత్తులుగా అవ్వాలి. ఏ విధంగా సూర్యుని కిరణాలు నలువైపులా వ్యాపిస్తాయో, అదే విధంగా మాస్టర్ సర్వశక్తివాన్ అనే స్టేజ్‌పై స్థితులై ఉంటూ సర్వ శక్తులు మరియు విశేషతల రూపీ కిరణాలను నలువైపులా వ్యాపింపజేయాలి. దీని కొరకు కర్మలలోకి వస్తూ, విస్తారంలోకి వస్తూ, రమణీకతలోకి వస్తూ, సంబంధ-సంపర్కంలోకి వస్తూ అతీతంగా ఉండాలి. ఏ విధంగా సంబంధాలలోకి మరియు కర్మలలోకి రావడం సహజమో, అదే విధంగా అతీతంగా అవ్వడం కూడా సహజమవ్వాలి. అతి యొక్క సమయంలో ఒక్క క్షణంలో అంతమైపోవాలి - ఇదే లాస్ట్ స్టేజ్ యొక్క పురుషార్థము. ఇప్పుడిప్పుడే అతి సంబంధాలలోకి రావడము మరియు ఇప్పుడిప్పుడే అతీతము. లైట్‌హౌస్‌లో ఇమిడిపోయినట్లుగా ఉండాలి. ఈ అభ్యాసంతోనే లైట్‌హౌస్-మైట్‌హౌస్ స్థితి తయారవుతుంది మరియు అనేకాత్మలకు సాక్షాత్కారాలు కలుగుతాయి - ఇదే ప్రత్యక్షతకు సాధనము. మరి చెప్పండి, మా మధురమైన సోదరీలు, ఇటువంటి లక్ష్యాన్నే పెట్టుకుని సత్యమైన హృదయంతో సాధన చేస్తూ అందరికీ శక్తిశాలి స్మృతిలో ఉండేటువంటి విధులను నేర్పిస్తూ ఉన్నారు కదా!

సమయం ఎంత తీవ్ర వేగంతో తన రంగులను చూపిస్తూ ఉంటుంది. ప్రకృతి యొక్క అలజడికి సంబంధించిన సమాచారాన్ని కూడా వింటూ ఉన్నారు. బాబా అంటారు - పిల్లలూ, అలజడితో కూడిన వాతావరణంలో అచలంగా ఉండే అభ్యాసం చేయండి. సర్వశక్తివంతుడైన సహచరుడిని సదా తోడుగా పెట్టుకుని, ఏకరస, సాక్షీ స్థితి ద్వారా ప్రతి పరిస్థితిలో విజయులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి. ఇప్పుడు విషయాల యొక్క విస్తారంలోకి వెళ్ళేందుకు బదులుగా క్షణంలో ఫుల్ స్టాప్ పెట్టే అభ్యాసం చేస్తూ వెళ్ళండి. మనసు మరియు బుద్ధిని కంట్రోల్ చేసే బ్రేక్ శక్తిశాలిగా ఉండాలి, అప్పుడు బుద్ధి యొక్క శక్తి అయినా, ఇతర ఏ శక్తి అయినా వృథా అవ్వదు, జమ అవుతుంది. ఇప్పుడు సేవలతో పాటు అందరూ స్వయం యొక్క స్థితిని చలించకుండా, స్థిరంగా, ఏకరసంగా, సంతోషంగా తయారుచేసుకునే విశేష లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు వెళ్ళాలి. చేసేవారు-చేయించేవారు అయిన బాబా తమ పిల్లలను నిమిత్తం చేసి చాలా-చాలా మంచి సేవను చేయిస్తున్నారు. మనం కేవలం బాబాకు సరైన ఇన్‌స్ట్రుమెంట్లుగా అవ్వాలి.

ఇకపోతే మీరందరూ ప్రియమైన బాబా యొక్క విచిత్రమైన లీలలను చూస్తూ పరివర్తన యొక్క ఈ వేళలో స్వ పరివర్తన అనే లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు వెళ్తూ ఉన్నారు, వెళ్తూ ఉండండి. బాబా అవ్యక్త వతనం నుండి ప్రతి బిడ్డకు అద్భుతమైన పాలనను చేస్తున్నారు. కొత్త-కొత్త పిల్లల అనుభవాలను వింటూ ఉంటే హృదయం నుండి ఇదే వెలువడుతుంది - వాహ్ బాబా వాహ్! వాహ్ మీ విచిత్ర లీలలు వాహ్! మీరు గుప్త రూపంలో మీ స్థాపనా కార్యాన్ని ఏ విధంగా సంపన్నం చేస్తున్నారు. మీకు ధన్యవాదాలు బాబా. అచ్ఛా - మీరందరూ సంతోషంగా, ఆనందంగా ఉన్నారు కదా! అందరికీ చాలా-చాలా స్మృతులు...

**ఈశ్వరీయ సేవలో,**

**బి.కె.రతన్ మోహినీ దాదీగారు**

## అవ్యక్త ప్రేరణలు

## “జ్వాలాముఖి యోగ తపస్య ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయండి”

1. లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ యొక్క శక్తిశాలి స్థితియే జ్వాలాముఖి స్థితి, దీని కొరకు విశేషంగా జ్ఞాన స్వరూపము యొక్క అనుభవజ్ఞులుగా అయి శక్తిశాలిగా అవ్వండి, తద్వారా శ్రేష్ఠ ఆత్మలైన మీ శుభ వృత్తి, కళ్యాణ వృత్తి మరియు శక్తిశాలి వాతావరణం ద్వారా అనేకమంది తపిస్తున్న, భ్రమిస్తున్న, పిలుస్తున్న ఆత్మలకు ఆనందం, శాంతి మరియు శక్తి యొక్క అనుభూతి కలగాలి.

2. సేవాధారులుగా ఉన్నారు, స్నేహీలుగా ఉన్నారు, ఒకే బలం ఒకే నమ్మకం కలిగినవారిగా ఉన్నారు, ఇదంతా బాగానే ఉంది, కానీ మాస్టర్ సర్వశక్తివాన్ యొక్క స్టేజ్ అనగా లైట్-మైట్‌హౌస్ యొక్క స్టేజ్. ఇప్పుడు స్టేజ్‌పైకి రావాలి, స్మృతి జ్వాలా రూపంగా అవ్వాలి, అప్పుడు అందరూ మీ ఎదురుగా దీపపు పురుగుల వలె చుట్టూ తిరగడం మొదలుపెడతారు.

3. జ్వాలా స్వరూప స్మృతి కొరకు మనసు మరియు బుద్ధి, ఈ రెండింటికీ, ఒకటేమో శక్తిశాలి బ్రేక్ కావాలి మరియు మలచుకునే శక్తి కూడా కావాలి. తద్వారా బుద్ధి యొక్క శక్తి అయినా లేక ఇతర ఏ శక్తి అయినా వృథా అవ్వకుండా జమ అవుతుంది. ఎంతగా జమ అవుతుందో అంతగానే పరిశీలించే మరియు నిర్ణయించే శక్తి పెరుగుతుంది. దీని కొరకు ఇప్పుడు సంకల్పాల పెట్టే-బేడను సర్దుతూ వెళ్ళండి అనగా సర్దుబాటు శక్తిని ధారణ చేయండి.

4. ఏదైనా కార్యం చేసేటప్పుడు లేక మాట్లాడేటప్పుడు, మధ్య-మధ్యలో సంకల్పాల ట్రాఫిక్‌ను ఆపు చేయండి. ఒక్క నిమిషం కోసమైనా మనసులోని సంకల్పాలను ఆపు చేయండి, దీని కొరకు అవసరమైతే శరీరం ద్వారా జరుగుతున్న కర్మలను మధ్యలో ఆపు చేసి అయినా సరే ఈ ప్రాక్టీస్ చేయండి, అప్పుడు బిందు రూపము యొక్క శక్తిశాలి స్థితిలో స్థితులవ్వగలుగుతారు. ఏ విధంగా అవ్యక్త స్థితిలో ఉంటూ కార్యం చేయడం సరళమవుతూ ఉందో, అదే విధంగా ఈ బిందు రూపం యొక్క స్థితి కూడా సహజమవ్వాలి.

5. ఏ విధంగా సూక్ష్మ క్రిములను అంతం చేయడానికి డాక్టర్లు విద్యుత్ కిరణాలను ఉపయోగిస్తారో, అదే విధంగా స్మృతి యొక్క శక్తిశాలి కిరణాలనేవి ఒక్క క్షణంలో అనేక వికర్మల రూపీ సూక్ష్మ క్రిములను భస్మం చేస్తాయి. వికర్మలు భస్మమైపోయాయి అంటే ఇక స్వయాన్ని తేలికగా మరియు శక్తిశాలిగా అనుభవం చేస్తారు.

6. పిల్లలైన మీ వద్ద ఏదైతే పవిత్రత అనే గొప్ప శక్తి ఉందో, ఈ శ్రేష్ఠ శక్తి అగ్ని వలె పని చేస్తుంది. ఇది క్షణంలో విశ్వంలోని చెత్తను భస్మం చేస్తుంది. ఎప్పుడైతే ఆత్మ పవిత్రత అనే సంపూర్ణ స్థితిలో స్థితి అవుతుందో, అప్పుడు ఆ స్థితిలోని శ్రేష్ఠ సంకల్పాలతో తపన అనే అగ్ని ప్రజ్వలితమవుతుంది మరియు చెత్త భస్మమైపోతుంది, వాస్తవానికి ఇదే యోగ జ్వాల. ఇప్పుడు పిల్లలైన మీరు మీ ఈ శ్రేష్ఠ శక్తిని కార్యంలో వినియోగించండి.

7. జ్వాలా రూపంగా అయ్యేందుకు ముఖ్యమైన మరియు సహజమైన పురుషార్థము - సదా ఇదే ధ్యాస ఉండాలి - ఇప్పుడిక ఇంటికి వెళ్ళాలి మరియు అందరినీ తమతో పాటు తీసుకువెళ్ళాలి. ఈ స్మృతితో స్వతహాగానే సర్వ సంబంధాల నుండి, ప్రకృతి యొక్క సర్వ ఆకర్షణల నుండి ఉపరామంగా అనగా సాక్షీగా అవుతారు. సాక్షీగా అవ్వడం ద్వారా సహజంగానే తండ్రికి సహచరులుగా మరియు తండ్రి సమానులుగా అవుతారు.

8. నిరంతర సహజయోగులుగా అయితే ఉండనే ఉన్నారు, కానీ కేవలం ఈ స్మృతి యొక్క స్టేజ్‌ను మధ్య-మధ్యలో శక్తిశాలిగా చేసేందుకు అటెన్షన్ అనే ఫోర్స్‌ను నింపుతూ ఉండండి. ఎప్పుడైతే పవిత్రత యొక్క ధారణ సంపూర్ణ రూపంలో ఉంటుందో, అప్పుడు మీ శ్రేష్ఠ సంకల్ప శక్తి తపన అనే అగ్నిని ప్రజ్వలితం చేస్తుంది, ఆ అగ్నిలో మొత్తం చెత్త అంతా భస్మమైపోతుంది. అప్పుడిక ఏది ఆలోచిస్తే అదే జరుగుతుంది, విహంగ మార్గపు సేవ స్వతహాగా జరుగుతుంది.

9. ఏ లెక్క అయినా సరే, అది ఈ జన్మది కావచ్చు, పూర్వ జన్మది కావచ్చు, తపన అనే అగ్ని స్వరూప స్థితి లేకుండా అది భస్మమవ్వదు. సదా అగ్ని స్వరూప స్థితిలో అనగా జ్వాలాముఖి శక్తిశాలి స్మృతిలో, బీజరూప లైట్‌హౌస్-మైట్‌హౌస్ స్థితిలో పాత లెక్కాచారాలు భస్మమైపోతాయి మరియు స్వయాన్ని డబల్ లైట్‌గా అనుభవం చేస్తారు.

10. ఎప్పుడైతే స్మృతి అనే లింక్ సదా జోడించబడి ఉంటుందో, అప్పుడే శక్తిశాలి జ్వాలా స్వరూప స్మృతి ఉంటుంది. ఒకవేళ పదే-పదే లింక్ తెగిపోతూ ఉంటే, అది జోడించడానికి సమయం కూడా పడుతుంది, శ్రమ కూడా కలుగుతుంది మరియు శక్తిశాలిగా అయ్యేందుకు బదులుగా బలహీనులుగా అయిపోతారు.

11. స్మృతిని శక్తిశాలిగా చేసేందుకు విస్తారంలోకి వెళ్తూ సార స్థితి యొక్క అభ్యాసం చేయండి. విస్తారంలో సారాన్ని మర్చిపోవద్దు. తినండి, తాగండి, సేవ చేయండి కానీ అతీతత్వాన్ని మర్చిపోకండి. సాధన అనగా శక్తిశాలి స్మృతి, నిరంతరం తండ్రితో హృదయపూర్వక సంబంధము. కేవలం యోగంలో కూర్చుండిపోయారు అంటే దానిని సాధన అని అనరు, కానీ శరీరంతో ఏ విధంగా కూర్చుంటారో అదే విధంగా హృదయం, మనసు, బుద్ధి ఒక్క తండ్రి వైపు ఉండాలి, తండ్రితో పాటు కూర్చుండిపోవాలి. ఇటువంటి ఏకాగ్రతయే జ్వాలను ప్రజ్వలితం చేస్తుంది.

12. స్మృతి యాత్ర సహజంగా కూడా ఉండాలి మరియు శక్తిశాలిగా కూడా ఉండాలి, శక్తిశాలి స్మృతి ఒకే సమయంలో డబల్ అనుభవం చేయిస్తుంది. ఒక వైపు స్మృతి అనేది అగ్ని వలె అయి భస్మం చేసే పని చేస్తుంది, పరివర్తన చేసే పని చేస్తుంది మరియు ఇంకొక వైపు సంతోషాన్ని మరియు తేలికదనాన్ని అనుభవం చేయిస్తుంది. ఇటువంటి విధి పూర్వకమైన స్మృతినే యథార్థమైన మరియు శక్తిశాలి స్మృతి అని అనడం జరుగుతుంది.

13. వర్తమాన సమయంలో సంగఠిత రూపంలో జ్వాలా స్వరూపం యొక్క అవసరముంది. జ్వాలా స్వరూప స్మృతియే శక్తిశాలి వాయుమండలాన్ని తయారుచేస్తుంది మరియు నిర్బల ఆత్మలను శక్తి సంపన్నంగా చేస్తుంది. అన్ని విఘ్నాలు సహజంగా సమాప్తమైపోతాయి మరియు పాత ప్రపంచపు వినాశ జ్వాలా భగ్గుమంటుంది.

14. ఏ విధంగా సూర్యుడు విశ్వానికి ప్రకాశాన్ని మరియు అనేక వినాశీ ప్రాప్తుల అనుభూతిని అందిస్తాడో, అదే విధంగా పిల్లలైన మీరు మీ మహాన్ తపస్వీ రూపం ద్వారా ప్రాప్తుల కిరణాలను అనుభూతి చేయించండి. దీని కొరకు మొదట జమ ఖాతాను పెంచండి. ఏ విధంగా సూర్యుని కిరణాలు నలువైపులా వ్యాపిస్తాయో, అదే విధంగా మీరు మాస్టర్ సర్వశక్తివాన్ అనే స్టేజ్‌పై ఉన్నట్లయితే శక్తులు మరియు విశేషతల రూపీ కిరణాలు నలువైపులా వ్యాపిస్తున్నట్లుగా అనుభవం చేస్తారు.

15. ఏ విధంగా అగ్నిలో ఏ వస్తువునైనా వేసినట్లయితే, దాని నామం, రూపం, గుణం అన్నీ మారిపోతాయో, అదే విధంగా ఎప్పుడైతే తండ్రి స్మృతి మరియు ప్రేమ అనే అగ్నిలో ఉంటారో అప్పుడు పరివర్తన అయిపోతారు! మనుష్యల నుండి బ్రాహ్మణులుగా అవుతారు, ఆ తర్వాత బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా, ఆపై దేవతలుగా అవుతారు. ఏ విధంగా మట్టి ముద్దను అచ్చులో వేసి అగ్నిలో ఉంచినట్లయితే అది ఇటుకగా మారుతుందో, అదే విధంగా ఇక్కడ కూడా పరివర్తన జరుగుతుంది, అందుకే ఈ స్మృతినే జ్వాలా రూప లైట్-మైట్ సంపన్న శక్తిశాలి యోగం అని అనడం జరుగుతుంది.

16. కర్మలలోకి వస్తూ, విస్తారంలోకి వస్తూ, రమణీకతలోకి వస్తూ, సంబంధ-సంపర్కంలోకి వస్తూ, అతీతంగా అయ్యే అభ్యాసం చేయండి. ఏ విధంగా సంబంధాలలోకి మరియు కర్మలలోకి రావడం సహజమో, అదే విధంగా అతీతంగా అవ్వడం కూడా సహజమవ్వాలి. ఇటువంటి ప్రాక్టీస్ కావాలి. అతి యొక్క సమయంలో ఒక్క క్షణంలో అంతమైపోవాలి - ఇదే లాస్ట్ స్టేజ్ యొక్క పురుషార్థము. ఇప్పుడిప్పుడే అతి సంబంధాలలోకి రావడము మరియు ఇప్పుడిప్పుడే ఎంతగా సంపర్కంలోకి వచ్చారో, అంతగా అతీతము. లైట్‌హౌస్‌లో ఇమిడిపోయినట్లుగా ఉండాలి. ఈ అభ్యాసంతోనే లైట్‌హౌస్-మైట్‌హౌస్ స్థితి తయారవుతుంది మరియు అనేకాత్మలకు సాక్షాత్కారాలు కలుగుతాయి - ఇదే ప్రత్యక్షతకు సాధనము.

17. శక్తిశాలి యోగాభ్యాసం కొరకు మీ సంకల్పాలను శుద్ధంగా, జ్ఞాన స్వరూపంగా, శక్తి స్వరూపంగా తయారుచేయండి. అప్పుడు మీ వైబ్రేషన్ల ద్వారా, వృత్తి ద్వారా, శుభ భావన ద్వారా ఇతరుల మాయ సహజంగా పారిపోతుంది. ఒకవేళ ఎందుకు, ఏమిటిలోకి వెళ్ళినట్లయితే మీ మాయ దూరమవ్వదు, ఇతరుల మాయ దూరమవ్వదు.

18. శక్తిశాలి యోగము అనగా తపన అనే అగ్ని, జ్వాలా రూప స్మృతియే భ్రష్టాచారము మరియు అత్యాచారము యొక్క అగ్నిని సమాప్తం చేస్తుంది మరియు సర్వాత్మలకు సహయోగాన్ని ఇస్తుంది. దీని ద్వారానే అనంతమైన వైరాగ్య వృత్తి ప్రజ్వలితమవుతుంది. స్మృతి అనే అగ్ని ఒక వైపు ఆ అగ్నిని సమాప్తం చేస్తుంది మరియు ఇంకొక వైపు ఆత్మలకు పరమాత్మ సందేశాన్ని, శీతల స్వరూపాన్ని అనుభూతి చేయిస్తుంది. దీని ద్వారానే ఆత్మలు పాపాల అగ్ని నుండి విముక్తులవ్వగలుగుతారు.

19. యోగాన్ని జ్వాలా రూపంగా చేసుకునేందుకు ఒక్క క్షణంలో బిందు స్వరూపంగా అయి మనసు-బుద్ధిని ఏకాగ్రం చేసే అభ్యాసాన్ని పదే-పదే చేయండి. స్టాప్ అని అనగానే క్షణంలో వ్యర్థ దేహ భానము నుండి మనసు-బుద్ధి ఏకాగ్రం అవ్వాలి. ఇటువంటి కంట్రోలింగ్ పవర్‌ను మొత్తం రోజంతటిలో ఉపయోగించండి. శక్తిశాలి బ్రేక్ ద్వారా మనసు-బుద్ధిని కంట్రోల్ చేయండి, మనసు-బుద్ధిని ఎక్కడ పెట్టాలనుకుంటే అక్కడ క్షణంలో పెట్టగలగాలి.

20. యోగంలో కూర్చున్నప్పుడు ఇముడ్చుకునే శక్తిని క్షణంలో ఉపయోగించండి, సేవా సంకల్పాలు కూడా ఇమిడిపోవాలి, ఎంత శక్తి ఉండాలంటే స్టాప్ అని అనగానే స్టాప్ అయిపోవాలి. ఫుల్ బ్రేక్ పడాలి, లూజ్ బ్రేక్ కాదు. ఒకవేళ ఒక్క క్షణానికి బదులుగా ఎక్కువ సమయం పడితే ఇముడ్చుకునే శక్తి బలహీనంగా ఉంది అని అంటారు.

21. శక్తిశాలి మనసుకు గుర్తు ఏమిటంటే – క్షణంలో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోవాలి. మనసుకు ఎగరడం వచ్చినప్పుడు, అది ప్రాక్టీస్ అయినప్పుడు క్షణంలో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోగలరు. ఇప్పుడిప్పుడే సాకార వతనంలోకి, ఇప్పుడిప్పుడే పరంధామంలోకి క్షణం యొక్క వేగంతో చేరుకోవాలి – ఇప్పుడు ఈ అభ్యాసాన్ని పెంచండి.

22. శక్తిశాలి స్మృతి కొరకు సత్యమైన హృదయం యొక్క ప్రేమ కావాలి. సత్యమైన హృదయం కలవారు క్షణంలో బిందువుగా అయ్యి, బిందు స్వరూప తండ్రిని స్మృతి చేయగలుగుతారు. సత్యమైన హృదయం కలవారు సత్యమైన స్వామిని రాజీ చేసిన కారణంగా వారికి తండ్రి యొక్క విశేష ఆశీర్వాదాలు ప్రాప్తిస్తాయి. తద్వారా సహజంగానే ఏక సంకల్పంలో స్థితులై జ్వాలా రూప స్మృతిని అనుభవం చేయగలుగుతారు, శక్తిశాలి వైబ్రేషన్లను వ్యాపింపజేయగలుగుతారు.

23. యోగంలో సదా లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ స్థితిని అనుభవం చేయండి. జ్ఞానము లైట్ మరియు యోగము మైట్. జ్ఞానం మరియు యోగం – ఈ రెండు శక్తులతో లైట్-మైట్ సంపన్నంగా ఉండాలి – ఇటువంటివారినే మాస్టర్ సర్వశక్తివాన్ అని అంటారు.

24. జ్వాలా స్వరూప స్థితిని అనుభవం చేసేందుకు నిరంతరం స్మృతి యొక్క జ్వాల ప్రజ్వలితమై ఉండాలి. దీని కొరకు సహజ విధి – సదా స్వయాన్ని "సారథి" గా మరియు "సాక్షీ" గా భావిస్తూ నడుచుకోండి. ఆత్మ ఈ రథానికి సారథి – ఈ స్మృతి స్వతహాగానే ఈ రథం (దేహం) నుండి మరియు ఏ రకమైన దేహ భానం నుండైనా అతీతంగా చేస్తుంది. స్వయాన్ని సారథిగా భావించినట్లయితే సర్వ కర్మేంద్రియాలు తమ కంట్రోల్‌లో ఉంటాయి. సూక్ష్మ శక్తులైన "మనసు-బుద్ధి-సంస్కారాలు" కూడా ఆర్డర్ అనుసారంగా ఉంటాయి.

25. సారథి అనగా ఆత్మాభిమాని ఎందుకంటే ఆత్మయే సారథి. బ్రహ్మాబాబా ఈ విధి ద్వారా నంబరువన్ యొక్క సిద్ధిని ప్రాప్తి చేసుకున్నారు. కావున ఫాలో ఫాదర్ చేయండి. ఏ విధంగా తండ్రి దేహాన్ని ఆధీనం చేసుకుని ప్రవేశిస్తారు అనగా సారథిగా అవుతారు అంతేకానీ దేహానికి ఆధీనులవ్వరు, అందుకే అతీతంగా-ప్రియంగా ఉంటారు, అదే విధంగా బ్రాహ్మణ ఆత్మలైన మీరందరూ కూడా తండ్రి సమానంగా సారథి స్థితిలో ఉండండి. సారథిగా ఉండేవారు స్వతహాగానే సాక్షీగా ఉంటూ ఏదైనా చేస్తారు, చూస్తారు, వింటారు, అన్నీ చేస్తూ కూడా మాయ యొక్క ప్రభావం నుండి నిర్లేపిగా ఉంటారు.

26. జ్వాలతో అసురులను భస్మం చేసినట్లుగా దేవీల స్మృతి చిహ్నాలను చూపిస్తారు, అక్కడ అసురులను కాదు కానీ ఆసురీ శక్తులను అంతం చేసారు, ఇది ఇప్పటి స్మృతి చిహ్నమే. కావున ఈ విధంగా జ్వాలాముఖిగా అయ్యి ఆసురీ సంస్కారాలను, ఆసురీ స్వభావాన్ని, అన్నింటినీ భస్మం చేయండి. ఎప్పుడైతే తమ పాత ఆసురీ సంస్కారాలను భస్మం చేస్తారో, అప్పుడు నిర్భయులుగా, జ్వాలాముఖిగా అయి ప్రకృతి మరియు ఆత్మలలో ఏదైతే తమోగుణం ఉందో, దానిని కూడా భస్మం చేయగలుగుతారు.

27. బాప్‌దాదా పిల్లలకు విశేషమైన సూచనను ఇస్తున్నారు - పిల్లలూ, ఇప్పుడు తీవ్ర పురుషార్థం యొక్క తపనను అగ్ని రూపంలోకి తీసుకురండి, జ్వాలాముఖిగా అవ్వండి. మనసు మరియు సంబంధ-సంపర్కాల యొక్క లెక్కాచారాలు ఏవైతే ఉన్నాయో, వాటిని జ్వాలా స్వరూప స్మృతితో భస్మం చేయండి. మీ జ్వాలా రూప స్మృతియే భ్రష్టాచారం మరియు అత్యాచారం యొక్క అగ్నిని సమాప్తం చేస్తుంది మరియు సర్వాత్మలకు సహయోగాన్ని ఇస్తుంది. దీని ద్వారానే అనంతమైన వైరాగ్య వృత్తి ఉత్పన్నమవుతుంది.

28. సమయమనుసారంగా ఇప్పుడు సర్వ బ్రాహ్మణ ఆత్మలను సమీపంగా తీసుకొస్తూ జ్వాలా స్వరూప వాయుమండలాన్ని తయారుచేసే సేవ చేయండి, దీని కొరకు భట్టీలు చేయండి లేక పరస్పరంలో సంగఠనను ఏర్పాటు చేసి ఆత్మిక సంభాషణ చేయండి, కానీ జ్వాలా స్వరూపాన్ని అనుభవం చేయండి మరియు చేయించండి. ఈ సేవలో నిమగ్నమైనట్లయితే చిన్న-చిన్న విషయాలు సహజంగా పరివర్తన అయిపోతాయి.

29. యోగంలో ఎప్పుడైతే ఇతర సంకల్పాలన్నీ శాంతిగా అయిపోతాయో, "బాబా మరియు నేను" అన్న ఒక్క సంకల్పమే ఉంటుందో, దానినే శక్తిశాలి యోగము అని అంటారు. బాబా మిలనం యొక్క అనుభూతి తప్ప మిగిలిన సంకల్పాలన్నీ ఇమిడిపోవాలి, అప్పుడు జ్వాలా రూప స్మృతి అని అంటారు, దీని ద్వారానే పరివర్తన జరుగుతుంది, దీని కొరకు ఇముడ్చుకునే శక్తిని ఉపయోగించండి. స్టాప్ అని అనగానే సంకల్పాలు స్టాప్ అయిపోవాలి. ఫుల్ బ్రేక్ పడాలి, లూజ్‌గా కాదు.

30. చాలా మంది పిల్లలు ఏమంటారంటే - యోగంలో కూర్చున్నప్పుడు ఆత్మాభిమానిగా అయ్యేందుకు బదులుగా సేవ గుర్తుకొస్తుంది. కానీ ఇలా జరగకూడదు ఎందుకంటే చివరి సమయంలో ఒకవేళ అశరీరిగా అయ్యేందుకు బదులుగా సేవా సంకల్పాలు నడిచినా కానీ సెకెండు యొక్క పేపర్‌లో ఫెయిల్ అయిపోతారు. ఆ సమయంలో కేవలం బాబా తప్ప, నిరాకారి, నిర్వికారి, నిరహంకారి తప్ప ఇంకేదీ గుర్తు రాకూడదు. సేవలలో ఎంతైనా సాకారంలోకి వస్తారు, అందుకే ఏ సమయంలో ఏ స్థితి కావాలో, ఆ స్థితి ఏర్పడకపోతే మోసపోతారు.

31. తపస్వీ మూర్తి అంటే అర్థము - తపస్య ద్వారా శాంతి యొక్క శక్తి కిరణాలు నలువైపులా వ్యాపిస్తున్నట్లుగా అనుభవమవ్వాలి. ఈ తపస్వీ స్వరూపము, ఇతరులకు ఇచ్చే స్వరూపము. మహాన్ తపస్వీ ఆత్మలు జ్వాలా రూప శక్తిశాలి స్మృతి ద్వారా ప్రాప్తి కిరణాలను అనుభూతి చేయిస్తారు.